


18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 6 జనవరి 2025 పేజీలు 8


# అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా....

## మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో ఐదంతస్తుల భవనం కూల్చివేత



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన ఐదంతస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేసింది. శనివారం ఈ భవనాన్ని పరిశీలించిన హైడ్రా చీఫ్ రంగనాథ్, ఇతర అధికారులు.. ఆదివారం ఉదయం భారీ బుల్డోజర్లతో వచ్చి కూల్చివేత పనులు ప్రారంభించారు. అయ్యప్ప సొసైటీలోని 100 ఫీట్ రోడ్ కు ఆనుకుని ఉన్న ఈ భవనం అక్రమ కట్టడమని హైడ్రాతో పాటు హైకోర్టు కూడా ఇప్పటికే నిర్ధారించింది. బిల్డింగ్ యజమానికి గతేడాదే నోటీసులు జారీ చేసినట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే హైడ్రా అధికారులు ఆదివారం ఉదయం బిల్డింగ్ కూల్చివేత పనులు మొదలు పెట్టారు. ఈ బిల్డింగ్ మెయిన్ రోడ్డు పక్కనే ఉండటంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య మాధపూర్‌లోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన ఐదు అంతస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేత చేపట్టింది. హైడ్రా అక్రమంగా నిర్మించిన భవనాలను కూల్చివేసేందుకు భారీ క్రేన్‌లను మోహరించింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, డీఆర్ఎఫ్ బృందాలను మోహరించారు.



## నేడు ప్రజావాణి రద్దు

### –జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సోమవారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, తిరిగి ప్రజా వాణి కార్యక్రమాన్ని వచ్చే సోమవారం రోజున ఏప్పటి మాదిరిగానే నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో

మిగతా 6లో

## మన్నె సుబ్రమణ్యంకు నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్ : ప్రముఖ పారిశ్రామిక వేత్త, టిడిపి నాయకులు స్వర్గీయ మన్నె సుబ్రమణ్యంకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. అదివారం కుషాయిగూడ చక్రిపురం కాలనీలో శ్రీకృష్ణ కన్వెన్షన్ లో కుటుంభసభ్యులు నిర్వహించిన పెద్ద కర్మ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గోన్ని శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం మన్నె సుబ్రమణ్యం కుటుంభసభ్యులకు రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మన్నె సుబ్రమణ్యం తో రేవంత్ రెడ్డికి ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చెసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే ఆర్కెపుడి గాంధీ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,మాజీ మంత్రులు మండవ వేంకటేశ్వర్ రావు,సముద్రాల వేణుగోపాలచారి,ఎమ్మెల్యే మాగంటీ గోపీనాథ్,టీటీడి పాలకమండలి సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి,ఉప్పల్,మేడ్చల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలు మందముల పరమేశ్వర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్,జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి,మాజీ మేయర్ బొంతు రాంమోహన్,మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,కార్పోరేటర్లు శిరిషా సోమశేఖర్ రెడ్డి,బొంతు శ్రీదేవి,పన్నాల దేవేందర్ రెడ్డి,మాజీ కార్పోరేటర్లు కొత్త రామారావు,పావని మణిపాల్ రెడ్డి,టీడీపి నాయకులు టీజికే మూర్తి,రాములుయాదవ్,కొత్తపల్లి రాంబాబు, నిరుగొండ సతీష్ బాబు,నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గోన్నారు.

### పర్మిషన్ లేకుండా

## ఆర్టీసీ లోగోతో బస్టాప్

హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆర్టీసీ లోగోతో పర్మిషన్ లేకుండా రిక్వస్ట్ బస్టాప్‌ను భారీ ఫ్లెక్సీతో ఏర్పాటు చేశారు. ఆటో నగర్‌లో ఆర్టీసీ బస్టాప్ ఉండగా, ఇటీవల రోడ్డు విస్తరణలో తీసివేశారు. కానీ, అక్కడే నిత్యం ఆర్టీసీ బస్సులు నిలుపుతారు.

మిగతా 6లో




## కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



గాజులరామారం మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించి కుత్బుల్లాపూర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దితామని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 గాజులరామారం డివిజన్ వీనస్ రాక్స్, 129 సూరారం డివిజన్ విశ్వకర్మ కాలనీ, 132 జీడిమెట్ల డివిజన్ బిహెచ్ఈఎల్ విస్టా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను కలిసి ఆయా కాలనీలలో సీసీ రోడ్డు పనులపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో దాదాపు 6000 కోట్ల రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇంకా ఏమైనా అభివృద్ధి పనులు మిగిలిపోయి ఉంటే అభివృద్ధి పనులు పూర్తిచేసి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో వీనస్ రాక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విసి. వేమారెడ్డి, జనరల్ సెక్రెటరీ మురళీధర్ రెడ్డి, ట్రెజరర్ అరవింద్, విశ్వకర్మ కాలనీ వాసులు, బిహెచ్ఎల్ విస్టా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మంజునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, కోశాధికారి బి. అమరేందర్, ఆయా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### నాంపల్లి ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రారంభం అయిన నుమాయిష్‌కు

# భారీగా తరలివచ్చిన సందర్శకులు

- ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న ట్రాఫిక్-3 అడిషనల్ డి.సి.పి. యు. రవీందర్‌రెడ్డి
- సందర్శకుల రద్దీకి తగ్గట్లుగా పూర్తి ఏర్పాట్లు చేపట్టిన ఏగ్జిబిషన్ సోసైటీ






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈనెల 3వ తేదినుంచి ప్రారంభం అయిన 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు ఆదివారంనుంచి సందర్శకుల రద్దీ భారీగా తరలిరావడం ప్రారంభం అయింది. ఈ మేరకు ఏగ్జిబిషన్ సోసైటీవారుకూడ తమవంతు అన్ని రకాల జాగ్రత్తలు,తగిన చర్యలు తీసుకున్నారు. ప్రతిసారి ఏగ్జిబిషన్ ప్రారంభం అయిన వారం రోజుల తర్వాతనే నుమాయిష్‌కు సందర్శకులు రద్దీ పెరుగుతుంది. అయితే ఈసారి భారత మాజీ ప్రధాని దివంగత మన్మోహన్‌సింగ్ మృతి చెందడంతో,రాష్ట్ర ప్రభుత్వం వారం రోజులపాటు రాష్ట్రంలో సంతాప దినాన్ని ప్రకటించడంతో, జనవరి,1వ తేదిన ప్రారంభం కావల్సిన నుమాయిష్‌ను జనవరి,3వ తేదిన లాంఛనంగా ప్రారంభించారు. నుమాయిష్ ప్రారంభం అయిన మొదటి ఆదివారం కావడంతో భారీగా సందర్శకులు తరలివచ్చారు. ఈ మేరకు నగర ట్రాఫిక్ -3 అడిషనల్ డి.సి.పి. యు. రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో,గోషామహల్ ట్రాఫిక్ ఏ.సి.పి. .డి. ధనలక్ష్మి ఆధ్వర్యంలో, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పూర్తి చర్యలు తీసుకుంటున్నారు. నుమాయిష్‌ను దృష్టిలో ఉంచుకుని నాంపల్లి ఏగ్జిబిషన్ పరిసరాల్లో సుమారు 200 మంది ట్రాఫిక్ పోలీసు సిబ్బందితోకల్సి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పూర్తి చర్యలు తీసుకుంటున్నట్లు అడిషనల్ డి.సి.పి.-3 యు. రవీందర్‌రెడ్డి "మేజర్‌న్యూస్"కు తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ డి.సి.పి. ప్రత్యేకంగా గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డి. బాలాజీతోకల్సి ఏగ్జిబిషన్ ప్రధాన గేట్‌వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కిందిస్థాయి సిబ్బందికి బందోబస్తు విధులు, నిర్వహణ,ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి వారికి తగిన సలహాలు,సూచనలు చేశారు. అంతేగాక అజంతా గేట్ ఏదురుగా అంకిత్,కియాంశ్‌కు సంబంధించిన స్టాల్‌కు సందర్శకులనుంచి విశేష స్పందన వచ్చింది. పెద్ద సంఖ్యలో సందర్శకులు ఇక్కడి స్టాల్‌లోనున్న పలు రకాల వస్తువులను హోల్‌సేల్ ధరకే కొనుగోలు చేయడం కనిపించింది. ఈ సంద ర్భంగా అబిడ్స్ డివిజన్ ఏ.సి.పి. పర్యవేక్షణలో, బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు.






## అల్లం చెరువు సుందరీకరణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ :132 జీడిమెట్ల డివిజన్ లో 40 లక్షల రూపాయలతో చేపట్టిన అల్లం చెరువు సుందరీకరణ పనులను ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత పాలకుల హయాంలో అడుగడుగునా వివక్షకు గురైన తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీతను చేపట్టి తెలంగాణ రాష్ట్రంలోని చెరువులను పునరుజ్జీవనం అందించిన ఘనత టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. మిషన్ కాకతీయలో భాగంగానే అల్లం చెరువును సుందరీకరణ చేపట్టామని, నేటి యాంత్రిక జీవనంలో గజిబిజీగా గడిపే సమీప కాలనీవాసులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేందుకు ఈ చెరువును సుందరీకరణ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, వార్డు సభ్యురాలు పద్మ, కాలే నాగేష్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, అనిల్, కాలే గణేష్, బాల మల్లేష్, విజయ్ హరీష్, పులి మహేష్, సమీప కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి అవకాశం సద్వినియోగం చేసుకోవాలి : డిప్యూటీ మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పిక్సెల్ ఐ హాస్పిటల్, 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 191 ఎన్టీఆర్ నగర్ గ్రౌండ్ దగ్గర నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షలు సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సూచించారు. ఆదివారం పిక్సెల్ ఐ హాస్పిటల్ వారి సౌజన్యంతో, 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, కార్పొరేటర్ బాలాజీ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఈ క్యాంపులో పలు రకాలైన కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరచుకోగలరని తెలిపారు. అలాగే ఉచిత కంటి పరీక్షలు క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న పిక్సెల్ ఐ హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్, రాజేష్, పూర్ణ, ప్రేమ్, మధు, మల్లారెడ్డి,



నర్సింహా, బేతపూడి రాజు, మోహన్, రామ్ పర్వేష్, ప్రదీప్, నాయక్, పిక్సెల్ ఐ హాస్పిటల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట తప్పితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు క్షమించరు

- యేటా రూ.15వేల రైతుభరోసా ఇస్తామని రూ. 12వేలకు కుదించడం ఎంతవరకు సమంజసం
- 4వ విడత చేసిన రైతురుణమాఫీ నిధులు నేటికి బ్యాంకుల్లో జమకాక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు
- ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలి : మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 05):అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులందరికి ప్రతియేటా ఎకరాకు 15వేల రూపాయల చొప్పున రైతుభరోసా చె ల్లిస్తామని, 2లక్షల రూపాయలలోపు పంట రుణాలన్ని మాఫీ చేస్తామని నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యేడాది పాలన పూర్తయినా నేటికి రైతుభరోసా ద్వారా ఒక్క రూపాయి కూడ చెల్లించలేకపోగా 2లక్షల రుణమాఫీ సైతం పూర్తిస్థాయిలో అమలుకాలేదని మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిల్లో ప్రధానంగా రైతుభరోసా ద్వారా ప్రతి ఎకరాకు 7500 రూపాయల చొప్పున రెండు పంటలకు 15వేల రూపాయలిస్తామని, నేడు ఎకరాకు 6వేల చొప్పున 12వేలే చెల్లిస్తామనడం హస్యాస్పదంగా వుందన్నారు. అంతేగాకుండ రైతురుణమాఫీని పూర్తిస్థాయిలో చేశామని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నప్పటికి 4వ విడత రుణమాఫీకి సంబంధించిన నిధులు నేటికి బ్యాంకుల్లో జమకాక అన్నదాతలు పడిగాపులకే పరిమితమై బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు రైతులకిచ్చిన ప్రతి హామిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలి, లేనిపక్షంలో కాంగ్రెస్‌ను రైతులెదరు క్షమించరని మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ పేర్కొన్నారు.

## డోకూరి నరేందర్ రెడ్డికి నివాళులు అర్పించిన సుంకిరెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 05):మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని ఆదివారం టాస్క్ సీఈవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పరామర్శించారు. ప్రభాకర్ రెడ్డి సోదరుడు నరేందర్ రెడ్డి ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి హాజరైన టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆయన నరేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వెంకట్రాం రెడ్డి, నరేందర్ గౌడ్, రచ్చ శ్రీరాములు, మాజీ అధ్యక్షులు మండ్లి రాములు, శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు రాజశేఖర్, ఇమ్రాన్ బాబా, సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్, దాస్ నాయక్, బాలు నాయక్, విజయ్ లతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో శిశుమందిర్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 05) : బండ్లగూడ శిశుమందిర్ పాఠశాలకు చెందిన 1999-2000 సంవత్సరపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అజీజ్‌నగర్ నాగిరెడ్డిగూడ ప్రాంతంలోని బిగ్ బే రీట్రిట్‌లో విద్యార్థులంతా సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివిన దాదాపు 150 మంది విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన 35 మంది ఉపాధ్యాయులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను, తాము చేసిన అల్లరి పనులను జ్ఞాపకం చేసుకున్నారు.

## యాదాద్రిలో ఘనంగా తెలంగాణ ఏలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 1104 యూనియన్ పవర్‌మెన్ డైరీ ఆవిష్కరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః తెలంగాణ ఏలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 1104 యూనియన్ పవర్‌మెన్ డైరి-2025 ఆవిష్కరణ కార్యక్రమంలో శనివారం సాయంత్రం యాదాద్రిలోని గుండ్లపల్లి మెయిన్‌రోడ్డులోని లక్ష్మినరసింహ్మా ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి నగరంలోని సౌత్ సర్కిల్ బేగంబజార్ డివిజన్ అధ్యక్షులు రషీద్,వర్కింగ్ ప్రెసిడెంట్ వి. సూక్య,డివిజన్ సెక్రెటరి ఎన్.నర్సింహ్మా,డివిజనల్ అడిషనల్ సెక్రెటరి జె. రవి, డివిజన్ కోశాధికారి మల్లికార్జున్‌లుపాల్గొని ముఖ్య అతిథులతోకల్సి నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ డైరి ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రీజినల్ ప్రెసిడెంట్ సమద్,వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ ఆనంద్,రీజినల్ సెక్రెటరి స్వామిగౌడ్,అడిషనల్ సెక్రెటరి ఎం.తిరుపతి,రాష్ట్ర కార్యాలయ ప్రతినిధులు వి. వెంకట్‌రెడ్డిలను శాలువాకప్పి ఘనంగా సత్కరించి, వారిచేత నూతన సంవత్సర డైరీని లాంఛనంగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ కార్యాలయ ప్రతినిధులు కె. రమాకాంత్‌రావుతోపాటు బేగంబజార్ డివిజన్ ముఖ్య నేతలుకె. బాలకృష్ణ,కె. శ్రీనివాస్,భీమ్లా,పర్వతాలు,టి. శ్రీనివాస్,మహేందర్,నార్య,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డి.ఈ.ఓ. కార్యాలయం శ్రీనివాస్‌రెడ్డి- నర్సింగ్‌రావులను ఘనంగా సత్కరించిన జిల్లా స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ ప్రతినిధులు


సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃటి.ఎన్.జి.ఓస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం. భాస్కర్,కోశాధికారి ఎస్.డి.ప్రేమ్‌కుమార్,జాయింట్ సెక్రెటరి జయంతిరెడ్డి,పబ్లిసిటీ సెక్రెటరి ఫెరోజ్ అహ్మద్‌ల ప్రతినిధి బృందంకల్సి ప్రత్యేకంగా హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమీషనర్ జూపల్లి నర్సింగ్‌రావులను ప్రత్యేకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి,వారిచేత నూతన సంవత్సర కేక్‌ను కట్ చేయించి,నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ప్రతినిధులు సచిదానంద చారి,అనురాధ,రామకృష్ణారెడ్డి,జి. రాజ్‌కుమార్, విజయలక్ష్మి, ప్రవీణా,సుగుణరెడ్డి,డి. శ్రీకాంత్, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్,అర్చన, సంతోష్,



రమేష్, సూర్య,అరుణ, లావణ్య, అనురాధ, జేమ్స్ ,మంజు, అజ్మత్,ఫయాజ్, రేణుక, శశిరత్న,హేమావతి,శ్రీధర్,నర్సింహ,సునీత,శశికళ,ఇస్మాయిల్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 31 వరకు సెర్వికల్ క్యాన్సర్ అవగాహన, ఉచిత స్క్రీనింగ్ క్యాంపు

### జనవరి నేలను ప్రపంచ సెర్వికల్ క్యాన్సర్ అవగాహన భాగంగా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌లో నిర్వహణ




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : ప్రపంచ సెర్వికల్ క్యాన్సర్ అవగాహన నెల గా సందర్భంగా సెర్వికల్ క్యాన్సర్ అవగాహన, ఉచిత స్క్రీనింగ్ క్యాంపును బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేశారు. ఈ ఉచిత సెర్వికల్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను సోమవారం 06 జనవరి నుండి 31 జనవరి వరకు అన్ని పని రోజులలో ఉదయం 10.00 నుండి 1.00 గంటల వరకు బ్లాక్ %×% మొదటి అంతస్తులోని సర్జికల్ విభాగం లో నిర్వహిస్తున్నారు . క్యాన్సర్ ను ఎలా నివారించాలి అన్న అంశంపై ప్రజలలో అవగాహన కలిపించడానికి ఈ సర్వికాల్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును ఉద్దేశించారు. ఈ క్యాంపులో వైద్యులు ఉచితంగా ప్రాథమిక పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ లక్షణాలను నిర్ధారించే ప్రయత్నం చేస్తారు. అనుమానం ఉన్న వారికి ఫ్యాప్స్మ యర్ టెస్టు ను 50% శాతం డిస్కౌంట్ ,తో పాటు ఇతరత్రా వ్యాధి ఇర్ధారణ పరీక్షలు 20 % డిస్కౌంట్ తో చేస్తారు. ఈ సదుపాయాన్ని అవసరమయిన వారు వినియోగించుకోవాలని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యం విజ్ఞప్తి చేస్తోంది. మరిన్ని వివరాల కోసం 040-23551235 %వఞఅ% 2335,2354,2216 లో సంప్రదించవచ్చు.

## విశ్వ బ్రాహ్మణ్ సంఘ్ తరపున ఉచిత వైద్య శిబిరం నిర్వాహకులను సత్కరించిన నవరతన్ ఇండోరియా



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్‌ఃఅగర్వాల్ భవన్‌లో ఆదివారం విశ్వ బ్రాహ్మణ్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను శ్రీపరశురామ్ సేవా మండల్ వ్యవస్థాపక అధ్యక్షులు నవరతన్ ఇండోరియా,గిరీష్ జోషి, బజరంగ్ శర్మ, ఘరిదాస్ శర్మ,నిహాల్ సింగ్‌లు ప్రత్యేకంగా వారిని సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంవల్ల, నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ఎంతో దోహదం చేసిందని వారు చెప్పారు.

## నవ భారత సంఘం నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన మధిర సత్యనారాయణ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్‌ః జియాగూడ ఇమాంపురాలోని నవ భారత సంఘం తరపున రూపొందించిన నూతన సంవత్సరం క్యాలండర్‌ను ఆదివారం కమ్యూనిటీహాల్‌లో సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు జి. వినయ్‌కుమార్, వై.జస్వంత్‌కుమార్,ఎం. మహేష్‌బాబు,జి. బాలకిషన్,వై. యాదయ్య,ఎం. నర్సింగ్‌రావు, సి.బాబు, కె. శ్రీకాంత్,జి.మహేందర్,సి. నర్సింగ్‌రావు,ఏ. గౌతమ్,వి. అరుణ్,ఏ. రాజు, డి. ధన్‌రాజ్,యస్వంత్‌కుమార్ పాల్గొన్నారు.

## పళ్ళు పంపిణీ చేసిన అయ్యప్ప స్వామి దేవాలయ ట్రస్ట్ సభ్యులు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ ట్రస్ట్ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, సతీష్, గురువా రెడ్డి, వీరా రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మీనాక్షి ఓల్డ్ ఏజ్ హోమ్స్, డిజైర్ సొసైటీ పిల్లలకు బెడ్‌షీట్, బిస్కెట్, పండ్లు, ఫలహారాలు అందజేసారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ భక్తుల సహకారంతోనే పలు సేవ కార్యక్రమాలు చేయగలతున్నామని, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీసా స్పేసెస్‌తో సానియా మిర్జా భాగస్వామ్యం

### చిన్నారుల ఆరోగ్యం, ఫిట్నెస్‌పై ప్రత్యేక దృష్టి




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇప్పుడు పిల్లలంతా కంప్యూటర్లకు, ఐపాడ్‌కు అతుక్కుపోతున్నారు.. అన్నం తినేటప్పుడు ఐపాడ్ చేతిలో లేకుంటే వారికి ముద్ద దిగడం లేదు.. ఒక తల్లిగా నేను కూడా ఇదే సమస్యను ఎదుర్కొం టున్నాను.. అయితే పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం, మంచి ఆరోగ్యం, ప్రశాంతమైన వాతావరణంలో చదువు అనేది ఎంతో ముఖ్యం. శ్రీజ కొణిదెల, స్వాతి గునుపాటి ఏర్పాటుచేసిన సీ సా స్పేసెస్‌లో ఇప్పుడు నేను భాగస్వామురాలిని అవుతున్నాను. చిన్నారులకు ఒక సరైన దిశా నిర్దేశం చూపే అద్భుతమైన ప్రాంతం ఇది అని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సానియా మీర్జా అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 10 ఏడాది కిందట సినీనటుడు చిరంజీవి కుమార్తె శ్రీజ కొణిదెల, సహ భాగస్వామి స్వాతి గునుపాటి ఆధ్వర్యంలో సీ సా స్పేసెస్ పేరుతో ప్రత్యేక కేంద్రాన్ని ప్రారంభించారు. ఏడాది నుంచి 12 ఏళ్ల చిన్నారుల వరకు వారి ఆరోగ్యం, చదువు, నడవడికలపై దృష్టి పెట్టేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఇందులో భాగంగా ఈ ఏడాది నుంచి ఇక్కడికి వచ్చే చిన్నారులకు పిట్నెస్, ఆరోగ్యం విషయంలో తాను సీ సాతో భాగస్వామురాలినై పిల్లలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు సానియా మీర్జా తెలిపారు. ఒక ఆటలే కాకుండా ఆరోగ్యానికి కుటుంబ సభ్యులతో కలసి వచ్చి ఇక్కడ ఉండేలా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు.హైదరాబాద్ ఒక టాడ్లర్ సిటీగా మారనుందని అన్నారు. 2025లో తాను తీసుకొన్న నిర్ణయాలలో ఇది ఒకటని, కొత్తగా మార్పు లేవని ప్రతి ఒక్కరూ ఆనందంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. స్వాతి గునుపాటి సీ సా ఫౌండర్ మాట్లాడుతూ.. పేరెంట్స్ కోసం కెఫే ఏర్పాటుచేశాం. ఇక్కడ ఏడాది వయసున్న పిల్లల నుంచి టీనేజర్ల వరకు ఇక్కడ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.శ్రీజ కొణిదెల కో-ఫౌండర్ మాట్లాడుతూ.. సానియా మీర్జా పిల్లలను తన క్రీడల ద్వారా మరింత ప్రభావితం చేయనుందన్నారు. ఈ కేంద్రాన్ని ఒక వ్యాపారంలా కాకుండా చిన్నారులకు ఉపయోగపడేలా ఇక్కడ తీర్చిదిద్దామన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు రోల్‌మాడల్ అని. పిల్లలను తీసుకొని ఇక్కడికి వస్తే. పిల్లలు వచ్చి చాలా ఎంజాయ్ చేస్తున్నారన్నారు. తల్లిదండ్రలు ఇక్కడ తమ పని తాము చేసుకొనేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. త్వరలోనే దీనిని హైదరాబాద్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో విస్తరిస్తామన్నారు.

## సినీ నటుడు వేంకటేష్‌ను కల్సి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపిన కె. వేంకటేష్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃపాతబస్తీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత కె. వేంకటేష్, ప్రత్యేకంగా రామా నాయుడు స్టూడియోకువెళ్ళి సినీ నటుడు వెంకటేష్‌నుకల్సి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు.

## వైఎస్ఆర్ నగర్‌లో వృద్దురాలు అదృశ్యం

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌ః ఓవృద్దురాలు అదృశ్యమైంది. ఈఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 37 రోజుల తర్వాత పోలీస్ స్టేషన్‌లో కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. సీఐ ఎస్ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం...జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని వైఎస్ఆర్‌నగర్‌లో నివసిస్తున్న చెల్లెలు నివాసం పక్కన అద్దె ఇంటిలో బాసుదే చంద్రకళ (50) నివసిస్తుంది. తరుచు దైవదర్శనాలకు వెళ్లుతూ 10, 15 రోజుల కోకసారి తిరిగి ఇంటికి చేరుకుంటుంది. కాగా గత నెల నవంబర్ 29న సాయంత్రం 6 గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లింది. నెల రోజులు గడిచిన ఇంటికి రాకపోవడంతో తన చెల్లి బంగ్లావాలా లక్ష్మి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 130వ డివిజన్ సుభాష్ నగర్కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దాత్రిక శ్రీనివాస్ ఇటీవల కాలంలో దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగి ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకున్న కూన శ్రీశైలం గౌడ్ ఆదివారం వారి ఇంటికి వెళ్లి శ్రీనివాస్ ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా గుబ్బల రమణ, బొబ్బా ప్రసాద్, మల్లేష్ గౌడ్, పాటిల్, రంగనాథ్, చక్రి, నర్సింగరావు, మోహన్ రావు, మురళి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## వీర శైవ లింగాయతులకు అన్ని విధాల అండగా ఉంటా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్..వీరశైవ లింగాయతులకు అన్ని విధాల అండగా ఉంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కోన్నారు. అదివారం కమలా నగర్ లోని సహస్ర లింగేశ్వర ఆలయంలో కాప్రా వీరశైవ లింగాయతుల అధ్వ ర్యంలో రూపోందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్,బొంతు శ్రీదేవి యాదవ్,మాజీ కార్పోరేటర్లు కొత్త రామారావు,సింగిరెడ్డి దన్ పాల్ రెడ్డి,గుండారపు శ్రీనివాస్ రెడ్డి,పజ్జూరి పావనిరెడ్డి,నాయకులు కాసం మహిపాల్ రెడ్డి,రమేష్ యాదవ్,బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పెద్ది నాగరాజు గుప్తా,సీసీఎస్ అధ్యక్షులు పద్మారెడ్డి,వీర శైవ సమాజ గౌరవ అధ్యక్షులు యావపురం విశ్వనాథం,అధ్యక్షులు ప్యాట జ్ఞానేశ్వర్,ప్రదాన కార్యదర్శి ఈశ్వరయ్య,కోశాదికారి కత్తి శివ,సభ్యులు బండేగౌడ, బాలరాజు, కరచర్ల రాజు,సిద్దేశ్వర్,మస్కరి శివ,మటమ్ శివ, గిరిజాపతి, బసవరాజ్, రాజేశ్వర్,జగదీష్,సాయి,రవి,తదితరులు పాల్గోన్నారు.

# అడ్డంపడెటోళ్లకు అర్థమైత లేదా క్రాంతి కళాబృందం వెంకటాచారి ఆధ్వర్యంలో రూపొందించిన సీడీ ఆవిష్కరణ

★సీడీని ఆవిష్కరించిన ఎంఆర్పిఎస్ జాతీయ కళామండళి అధ్యక్షులు ఎన్వై అశోక్, బహుజన యుద్దనౌక డాక్టర్ గాయకుడు ఏపూరి సోమన్న



జవహర్ నగర్, మేజర్న్యూస్ః అడ్డం పడెటోళ్లకు అర్థమైత లేదా క్రాంతి కళాబృందం వ్యవస్థాపకులు వెంకటాచారి ఆధ్వర్యంలో రూపొందించిన పాట సీడీని ఎంఆర్పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్వై అశోక్, బహుజన యుద్దనౌక డాక్టర్ గాయకుడు ఏపూరి సోమన్నలు ఆదివారం ఆవిష్కరించారు. జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్లోని బాలాజీనగర్ మహనీయులైన అంబేద్కర్, జగ్జీవన్రాం విగ్రహలకు పూల మాలలు వేసిననంతరం వారు ఆవిష్కరించారు. మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ సుధీర్ఘ 30 ఏళ్ల పోరాటంలో సాధించిన పథ కాలను పాటల రూపంలో రూపొందించిన గాయకుడు వెంకటాచారి బృందాన్ని అభినందించారు. అనంతరం ఫిబ్రవరి 7వ తేదిన ట్యాంకుబండ్ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించనున్న లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్వై అశోక్, గాయకుడు ఏపూరి సోమన్నలు పిలుపునిచ్చారు. వర్గీకరణ కోసం దాదాపు 30 ఏళ్లుగా నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నామని, జాతిని జాగృతపరచే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమంలో అందరూ పాల్గోనాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కేశ పాక రామచందర్, ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకూమార్, బచ్చలకూర స్వామి, గజ్జల రాంచందర్, కాప్రా మండలం అధ్యక్షులు కొత్త నరేష్, జవహర్నగర్ అధ్యక్షులు కొయ్యడ వెంకటేష్, సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానందం, అనందాస్ ప్రకాష్, బిర్రు యాకస్వామి, గండి నర్సయ్య, మొగిలిపాక పరశురాం, దర్శనం యాదగిరి, నగునూరి యాదయ్య, రమేష్, శ్రీనివాస్, పర్శరాములు, విజయ, శంకర్, గండి యాదగిరి, గుర్ర లక్ష్మయ్య, గుర్ర కొమురయ్య, రవీందర్, మహంకాలి భిక్షపతి, తూటి శ్రీనివాస్, కళాబృందం సభ్యులు జంగిడి శ్రీనివాస్, మంగళపల్లి తిరుపతి, కొండూరు శ్రవణ్, ఆకవరం బాలు, రుద్రబెల్లి బబ్లు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీల



జీడిమెట్ల మేజర్ న్యూస్ :ఈ ముగ్గుల పోటీలతో అంతరించిపోతున్న ముగ్గులను తిరిగి బాహ్య ప్రపంచంలోకి తేవడంతో పాటు మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసినట్లు అవుతుందని అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ఎం.ఎన్ రెడ్డి నగర్ ఫేస్-1 లో కాలనీ వాసులు నిర్వహిస్తున్న సంక్రాంతి ముగ్గుల పోటీలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి ముగ్గుల పోటిల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్ రెడ్డి కాలనీ ఫేస్-1 అధ్యక్షుడు సంపత్ గౌడ్, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, జనరల్ సెక్రటరీ పరమేశ్వర్ గౌడ్, వెంకటేశ్వర కాలనీ జనరల్ సెక్రటరీ చక్రవర్తి, క్యాషియర్ కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు విజయ్, ప్రతాప్ రెడ్డి, బిక్షపతి గౌడ్, బాపిరెడ్డి, బాల్ రెడ్డి, జె.శివ కృష్ణ, రమేష్, నారాయణ, రామాంజనేయులు, మునేశ్వర్, ప్రసాద్ శర్మ, రామారావు, రమేష్, ప్రసాద్ శర్మ, ఎశ్వంత్, శంకర్, నగేష్, రవి ముదిరాజ్, వీరాస్వామి, రాజు, శివ రామ కృష్ణ, మాలాద్రి కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ కమ్మ సంఘం అధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాకతీయ కమ్మ సంఘం అధ్వర్యంలో కాసాని కౌసల్య ఫామ్ హౌస్లో ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా మొదలయ్యాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్ ముదిరాజ్, 21వ డివిజన్ కార్పొరేటర్ కాసాని శిరీష వీరేష్ ముదిరాజ్, కాకతీయ కమ్మ సంఘం చైర్మన్ గూడూరి సత్యనారాయణ, వారణాసి రామ్ కమ్మ సంగం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసాని వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలుగు సంప్రదాయం ఉట్టి పడేలా బోగి మంటలు, గంగిరెద్దుల ఆటలు వంటివి ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భావితరాల భవిష్యత్తు బడిలో ఉంది : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ :భావితరాల భవిష్యత్తు బడిలోనే ఉందని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారాం ఆదర్శనగర్ హాల్ కాలనీ ఐ స్కూల్ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, కంటెస్టెంట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద చెప్పినట్టు ప్రపంచంలోనే అత్యంత పదునైన ఆయుధం విద్య అని, ఈనాటి విద్యార్థులే రేపటి యువతరంగాలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ సాయి వంశీ గౌడ్, హెడ్మాస్టర్ జి.భావన, యువ నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, గౌరీ, దయాకర్, కృష్ణ, బాబు, శ్రీకాంత్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, గోపాల్, ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిశార్వాణి శిష్యుల సందడి



ముషీరాబాద్,మేజర్న్యూస్ :సాయిశార్వాణి నాట్యకళాశాల శిష్యబృందం విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాలు వేడుకలో పాల్గొని తమ సంప్రదాయనృత్యాలతో సందడి చేసారు.

## మియాపూర్ లో గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్య



మియాపూర్,మేజర్ న్యూస్ : గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హఫీజ్ పేట్ రైల్వే స్టేషన్ వద్ద శనివారం అర్ధరాత్రి సమయంలో ఓ వ్యక్తిపై సిమెంట్ ఇటుకలతో తలపై మోది దుండగులు హత్య చేశారు . స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న మియాపూర్ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. హత్యకు గురైన వ్యక్తి వయసు సుమారు 30 నుంచి 35 సంవత్సరాలు ఉంటాయని తెలిపారు. సంఘటన స్థలం వద్ద క్లూస్ టీంతో వివరాలు సేకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితుల కోసం గాలిస్తున్నారు.

## హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపిన టిఎన్జిఓ జిల్లా కార్యవర్గం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃనూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని జిల్లా కలెక్టరేట్లోని ఆయన కార్యాలయానికి టి.ఎన్.జి.ఓస్ యూనియన్ హైదరాబాద్ జిలా అధ్యక్షులు ఎస్. విక్రమ్ కుమార్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్కుమార్,ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, పబ్లిసిటి కార్యదర్శి వైదిక్,సభ్యులు శ్రీధర్, ముఖీద్ స్కూల్ ఏడ్యుకేషన్ డిపార్టు మెంట్ నుంచి సుదర్శన్,పర్మేష్, ఇస్మాయిల్ల ప్రతినిధి బృందంకల్సి ప్రత్యేకం గాకల్సి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించి,నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు.

## ఔత్సాహిక సినీ రచయితల శిక్షణ విజయవంతం...



ముషీరాబాద్,మేజర్న్యూస్ ఃతెలుగు టెలివిజన్ రచయితల సంఘం సినీటీవీ రచయితల దర్శకుల శిక్షణా కార్యక్రమం రవీంద్రభారతిలో రెండురోజులపాటు స్ఫూర్తివంతంగా సాగాయి. రెండోరోజు నిర్మాత దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు, ఔత్సాహిక రచయితలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సుమారు 100మందికి సర్టిఫికేట్లు ప్రదానం చేసారు.రచయితల సంఘం ప్రతినిధులు-శ్రీనివాస్రాజ్,కే.విశ్వనాథ్,ప్రేమ్రాజ్, కర్రనరేందర్రెడ్డి, రామోజు లక్ష్మీనారాయణ, మానస్దండనాయక్, శ్రీనివాసరాజు, దిలీప్, భాస్కర్ శాస్త్రి, ,కమల్, ప్రేమ్రంజన్,జలగం నాగబాబు కార్యక్రమాన్ని సమన్వయంచేసారు.అభ్యర్థి రిజిస్ట్రేషన్ ఫీజు రూ.500 కాగా రచయితల సంఘంలో సభ్యత్వానికి రూ.5వేలు కట్టి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, కథలను కూడా నమోదు చేసుకుంటేనే రచయితలకు అవకాశాలు వస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



గాజులరామారం మేజర్ న్యూస్ : సుభాష్ నగర్ వి9 కార్ గారేజ్ ఆఫీస్ లో 130 డివిజన్ జనరల్ సెక్రెటరీ ద్వారాంపూడి నాగిరెడ్డి 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ సూర్య దినపత్రిక యాజమాన్యానికి పత్రిక సిబ్బందికి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార స్పాండెంట్ ఎం డీ ఫయాజ్, రాందేవ్ రెడ్డి, రహిమాన్ ఖాజా పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ అభివృద్దే ధ్యేయం – కాలనీల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనిరంతరం ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నానని అందులో భాగంగానే ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. నమ్మకం, విశ్వాసంతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడానికి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడంతో పాటు సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించాల్సిన బాధ్యత తనపై ఉందని ఆయన పేర్కొన్నారు. వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి ఆదివారం అభ్యుదయనగర్ కాలనీలో పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో రోడ్లు దెబ్బతిన్నాయని, పిల్లలు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్స్ కావాలని కాలనీ వాసులు కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గంగిరెడ్డి, నాయకులు ఆనంద్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో... ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలోని 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గచ్చిబౌలి డిశేరిలింగంపల్లి డివిజన్ పరిధి ఆరంభ టౌన్షిప్, మియాపూర్ న్యూ కాలనీలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. " ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వ హిస్తున్నాము" అని అన్నారు. ఈ ముగ్గుల పోటీలలో 50 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు. %శ్రీ% విజయలక్ష్మి , సత్యవాణి , సుసీల, త్రివేణి , మమతా , సత్య , కనకదుర్గ , నాగలక్ష్మి , అనూషా , శర్మిష్ఠా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బృందావన్ మెడోస్ కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

### సమస్యలు అడిగి తెలుసుకున కార్పోరేటర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బృందావన్‌మెడోస్ కాలనీలో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు. స్పందించిన కార్పోరేటర్ త్వరలోనే కాలనీలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శశికాంత్, జనరల్ సెక్రటరీ జగన్మోహన్‌చారి, ట్రెజరర్ వేణు, కార్యవర్గ సభ్యులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలు...




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః విజయమాధవి సేవ సాంస్కృతిక అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు విజయమాధవి కిషోర్ ,విధిసాయిజ ఆధ్వర్యంలో 'సంక్రాంతి సంబరాలు' వైభవంగా జరిగాయి.మాజీమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, అనుప్రసాద్,కొండూరి పద్మావతి,ఆర్‌జే శేఖర్ బాషా, రాందాస్ తేజావత్,ప్రణయ్ కుమార్ అతిథులుగా హాజరయ్యారు. 16మంది నృత్యగురువులు,వారి శిష్యబృందం సంప్రదాయ నృత్యాలతో సంక్రాంతి సందడి చేసారు.

## పీఏసీ చైర్మన్ గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి, సీనియర్ నాయకులు ఉట్ల కృష్ణ, వినోద్ రావు, రఘునాథ్ రెడ్డి, రాంచందర్ రెడ్డి, గోవర్ధన్ ,చాంద్ పాషా,యాదగిరి, సుబ్బయ్య యాదవ్, శారదమ్మ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## బీజేపీ పార్టీ బలోపేతానికి అంకురిత దీక్షతో పని చేయాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకా లను ఇంటిఇంటికి విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ బీజేపీ పార్టీ మరింత బలోపేతానికి నాయకులు, కార్యకర్త లు అంకురిత దీక్షతో పని చేయాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ పిలుపు నిచ్చారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి డివిజన్ కమిటీ సమావేశం శివపురి కాలనీలోని కార్పొరేటర్ శ్రవణ్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో నూతన పోలింగ్ బూత్ కమిటీల నియామ కం, క్రియాశీలక సభ్యతం, నూతన డివిజన్ కార్యవర్గం ఎంపికపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు సోమా శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శు లు పవన్, సాయి పటేల్, సీనియర్ నాయకు లు రాంబాబు,మురళీ గౌడ్, నందుయాదవ్, సునీల్ యాదవ్, జై కృష, శివానంద్, రాజు, రవి, సంతోష్, ధర్మతేజ తదితరులు పాల్గొన్నా రు.

## గీతానగర్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని గీతానగర్ కాలనీలోని స్థానిక సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారంగీతా నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గీతా నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ..తమ కాలనీలో అన్ని రోడ్లు గుంతల మయంగా మారాయని, వాటిని వెంటనే మరమ్మత్తు చేయించాలని కోరారు. అదే విధంగా కాలనీలో మోడ్రన్ జిమ్ కొరకు గతంలోనే బల్దియా అధికారులకు వినతిపత్రం సమర్పించామని, త్వరగా మంజూరయ్యేలా అధికారులను ఆదేశించాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... బల్ది యా డిఈ మహేష్, మౌలాలి ఏఈ మధురిమ లతో ఫోన్ లో మాట్లాడి రోడ్లపై గుంతలు వీలైనంత త్వరగా పూడ్చాలని ఆదేశించారు. మోడ్రన్ జిమ్ ప్రతిపాదనను త్వరగా మంజూరు చేయించాలని ఆయన కోరారు.

## ప్రజా వీరుడు పండుగ సాయన్న సేవా పురస్కారాల ప్రధానం ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలలో విశేష సేవలందిస్తున్న సామాజిక వేత్తలు, జర్నలిస్టులు, మహిళా నాయకులు, కళాకారులు, కవులకు పండుగ సాయన్న రాష్ట్ర స్థాయి సేవా పురస్కారాలు ప్రదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివారం పండుగ సాయన్న సేవా పురస్కార కమిటీ వారు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కోదండరాం, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్, టీజేఎస్ ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రొ. కోదండరాం మాట్లాడుతూ ... ప్రజా వీరుడు పండుగ సాయన్న సమాజానికి చేసిన అమూల్యమైన సేవలను గుర్తించి, ఆయన జయంతి మరియు వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ పండుగ సాయన్న యావత్ తెలంగాణ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర శేఖర్ ముదిరాజ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్న రాములు, ఉమ్మడి కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ్య, కార్యక్రమ నిర్వాహకులు శివ ముదిరాజ్, బ్రహ్మ, ఉదయ్, నీలం సైదులు, సాయి కిరణ్, మహేష్, ఆశాప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి లకు స్థానిక ఎన్నికల్లో 26శాతం సీట్లు ఇవ్వాలి

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సి లకు 26శాతం సీట్లు ఇవ్వాలని, మాల మహానాడు, జాతీయ్ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.దళిత కులాలు అధికారం కోసం పోరాడే క్రమంలో ముందుగా గ్రామ, మండలం, జిల్లా,జి ఎచ్ ఎమ్ సిల్లో జరుగనున్న ఎన్నికల్లో,ఎస్సి కులాలకు 26శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీ లను డిమాండ్ చేశారు. లేనిచో ఎస్సి లు ప్రత్యేకంగా తమని తామే తమ ఓట్ల తో గెలిచి అగ్రకుల పార్టీలకు బుద్ధి చెప్పాల నిదళితులకు విజ్ఞప్తి చేసారు.తక్షణం దళిత గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సి కులాల్లో ఏ కులం ఇంతవరకు అధికారం పొందలేదో వారికి మద్దత్తు ఇచ్చి గెలిపించుకుందామని పబ్బతి శ్రీకృష్ణ పేర్కొన్నారు.

# నేడు ప్రజావాణి రద్దు

**మొదటిపేజీ తరువాయి...** ఓల్డ్ సిటీ మెట్రో రైలు భూ నిర్వాసితులకు రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంవల్ల ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకూడదనే ఉద్దేశ్యంతోనే సోమవారం రోజు నిర్వహించవల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించగలరని జిల్లా కలెక్టర్ తెలిపారు.

### పర్మిషన్ లేకుండా

# ఆర్టీసీ లోగోతో బస్టాప్

**మొదటిపేజీ తరువాయి...** ఇటీవల ఈ బస్టాప్‌నకు సమీపంలోనే 'కల్వరి టెంపుల్ రిక్వస్ట్ బస్టాప్' అని భారీ ఫ్లెక్సీని ప్రధాన రహదారి పై వెలిసింది. అటుగా వెళ్తున్న వారు చూసి ఈ బస్టాప్ ఎక్కడి నుంచి వచ్చిందని ఆశ్చర్యపోతున్నారు. ఇదే విషయమై హయత్ నగర్‌డిపో-1, డిపో-2 మేనేజర్లను సంప్రదించగా, తమకు ఎలాంటి సమాచారం లేదని చెబుతున్నారు. తాము ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని అంటున్నారు. రిక్వస్ట్ బస్టాప్ అని చిన్నగా బోర్డు ఏర్పాటు చేసుకోవడం చూశాం కానీ, మరీ ఇంతలా ఆర్టీసీలోగో, బస్సు ఫొటోలతో భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం ఏమిటని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## యువత స్వయం ఉపాధి ఎంచుకోవడం హర్షణీయం : డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం హర్షనియమని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. ఆదివారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో రాజీవ్ గృహకల్ప తొంటా చందు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ కె ఆర్ చికెన్ సెంటర్ను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ బాలాజీ నాయక్, నాయకులు సాంబాశివా రెడ్డి, బిక్షపతిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉద్యోగాన్వేషణ కాకుండా సొంత వ్యాపారాలు స్థాపించే విధంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురుమూర్తి, రవీందర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# శాగంతి అయోధ్యసేవలు గొప్పవి

### లైబ్రరీ ఛైర్మెన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి



హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ పరిధిలోని సికింద్రాబాద్ కేంద్ర గ్రంథాల యాన్ని సంస్థ ఛైర్మెన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి సందర్శించారు. సికింద్రాబాద్ గ్రంథాలయం ఇన్‌ఛార్జ్, గ్రంథాలయసంస్థల టీఎన్జీవో అధ్యక్షుడు శాగంతి అయోధ్య ఛైర్మెన్‌ను సాదరంగా ఆహ్వానించారు. ఛైర్మెన్ ఉపేందర్‌రెడ్డి గ్రంథాలయ నూతన భవనాన్ని చూసి ,అక్కడ విద్యార్థులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. శాగంతి అయోధ్య గ్రంథాలయ సంస్థకు చేస్తున్న సేవలను ,ఉద్యోగుల్లో పెంచుతున్న క్రమశిక్షణను ప్రశంసించారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# అన్ని శుభాలు కలగాలని..



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఈ నూతన సంవత్సరంలో అన్ని శుభాలు కలగాలని, చేపట్టిన అన్ని కార్యక్రమాలలో విజయాలు సాధించాలని మాజీ కార్పొరేటర్, బ్రాహ్మణ సంఘం నేత కాండూరి నరేందర్ ఆచార్య అన్నారు. ఆదివారం బాలానగర్ మాజీ కార్పొరేటర్, బ్రాహ్మణ సంఘం నేత కాండూరి నరేందర్ ఆచార్య, సంగం నేతలు కూకట్ పల్లి బ్రాహ్మణ సంఘాల సమాఖ్య అద్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## డాన్స్ స్టూడియోను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 - జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామం నందు బిఆర్ఎస్ నాయకులు నదీమ్ రాయ్ ఆహ్వానం మేరకు కొరియోగ్రాఫర్ గణేష్ కార్తికేయన్ ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లై డాన్స్ స్టూడియోను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, సినీ యాక్టర్ ఆనంద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ పిల్లలను విద్యలోనే కాకుండా సాహిత్య కళల నందు ప్రోత్సహించి నట్లయితే వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి ఉన్నతస్థాయికి చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిద్ధి రాములు, ఆటో బలరాం, విజయ్ హరీష్, గోపి, అమర్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయమని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం గాజులరామారం పార్టీ కార్యాలయంలో కూన శ్రీశైలం గౌడ్ తో మహాదేవపురం ఫేస్-2 రాయల్ హిల్స్ కాలనీ, ఇంద్ర సింగ్ నగర్ కాలనీ వాసులు కలిసి వారి సమస్యలు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం వారి సమస్యలు విని, ఇంద్ర సింగ్ నగర్ కాలనీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ సమస్య, రాయల్ హిల్స్ కాలనీ గణేష్ టెంపుల్ నుండి సిక్కుల బస్తి వరకు సీసీ రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, రాయల్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణంరాజు, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, నాగిరెడ్డి, శ్రీ శివ, శ్రీమన్నారాయణ, ఇంద్ర సింగ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భూషణం గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పారావు, జనరల్ సెక్రెటరీ రాజశేఖర్, శ్రీనివాస్, సతీష్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# వక్రంగీ-ఫ్యూచర్ జెనరాలి భాగస్వామ్యం

### సాధారణ బీమా సేవలకు నెట్‌వర్క్ విస్తరణ

సోమాజిగూడ/మేజర్ న్యూస్: వక్రంగీ లిమిటెడ్ , ఫ్యూచర్ జెనరలీ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీతో కార్పొరేట్ ఏజెన్సీ భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా వక్రంగీ కేంద్రాల నెట్‌వర్క్ ద్వారా ఆరోగ్యం, మోటార్, ప్రయాణం, ఇల్లు, వ్యక్తిగత ప్రమాద బీమా వంటి అనేక సాధారణ బీమా ఉత్పత్తులు అందుబాటులోకి రానున్నాయనీ సంస్థ ల ప్రతినిదులు తెలిపారు.
ఈ అవకాశంపై వక్రంగీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వేదాంత్ నంద్వానా మాట్లాడుతూ, "దేశంలోని మారుమూల ప్రాంతాలకైనా అధిక నాణ్యత గల బీమా ఉత్పత్తులను అందించడం మా లక్ష్యం" అని అన్నారు.వక్రంగీ కేంద్రాలు ప్రస్తుతం బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ ,ఏ.టి.ఎం , ఇ-కామర్స్, ఇ-గవర్నెన్స్, ఆరోగ్య సేవలు వంటి అనేక సేవలను సమగ్రంగా అందిస్తున్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా బీమా పరిష్కారాలు మరింత అందుబాటులోకి రావడంతో ఆర్థిక భద్రతకు బలోపేతం కలుగనుంది.1990లో స్థాపించబడిన వక్రంగీ, భారతదేశంలోని అతిపెద్ద లాస్ట్ మైల్ డిస్ట్రిబ్యూషన్ ప్లాట్‌ఫార్మ్‌గా మారింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ఆర్థిక చేరికను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించనుంది.

## కేటీఆర్ ట్వీట్ అపరిపక్వత, అక్కసుకి నిదర్శనం...

హైదరాబాద్/మేజర్ న్యూస్:సనత్‌నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డా. కోట నీలిమ, బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. వాహన రిజిస్ట్రేషన్లను టి.ఎస్ నుండి టి.జి కి మార్చడం కోసం శ్రీనాథ్ స్మార్ట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రూ. వెయ్యి కోట్ల టెండర్ కట్టబెట్టినట్టు కేటీఆర్ ట్వీట్ చేయడం, అతని అపరిపక్వతకు నిదర్శనమని అన్నారు."కోటికి వెయ్యికోట్ల అంకెలకు తేడా తెలియని వ్యక్తి మంత్రివర్గంలో ఎలా ఉన్నారో విశ్మయమని," ఆమె వ్యాఖ్యానించారు. కేటీఆర్ చేసిన ట్వీట్‌పై రాహుల్ గాంధీకి సమాధానంగా ట్వీట్ చేస్తూ, అసలు టెండర్ వివరాలు వెల్లడిస్తూ, 22 అక్టోబర్ 2024న శ్రీనాథ్ స్మార్ట్ టెక్నాలజీస్‌కు ఆమోదించిన టెండర్ ఫోటోను కూడా ఆమె పంచుకున్నారు. వక్రీకరణపై ఆగ్రహం
డా. కోట నీలిమ మాట్లాడుతూ, "సదరు టెండర్ విలువ రూ. 1.37 కోట్లే. కానీ దాన్ని వెయ్యి కోట్లుగా చూపించి, తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించారు. ప్రజలెవరూ అమాయకులు కాదని, ఇలాంటి తప్పుడు ప్రచారాలను వారు సహించరని" అన్నారు.దాడి తప్పనిసరి:"అపరిపక్వతలేని రాతలతో దాడి చేస్తే ప్రతిదాడి తప్పనిసరి అవుతుంది. ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యల వల్లే ప్రజలు కేటీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పారని కూడా" డా. కోట నీలిమ అన్నారు.కేటీఆర్ చేసిన ట్వీట్‌పై స్పష్టమైన ఆధారాలతో ప్రతిస్పందిస్తూ, నిజాలు బయట పెట్టడమే కాకుండా, కేటీఆర్ యొక్క దృష్టిలో లెక్కలు, వాస్తవాల అవగాహన లోపాన్ని ఎత్తిచూపారు.


## పద్మశాలి భవనానికి లక్ష 116 విరాళంగా ఇస్తా : డాక్టర్ మార్త రమేష్



హైదరాబాద్, మేజర్ న్యూస్:ఆదివారం కాప్రా పద్మశాలి సంఘ భవనం లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మొదటి కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వళ్ళకాటి రాజకుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో అతిథులు గా పాల్గొన్న నిమ్స్ ఆసుపత్రి లైజనింగ్ అధికారి మార్త రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి భవన్ నిర్మిస్తే తనవంతుగా లక్ష నూట పదహారు రూపాయలు 100116/- విరాళంగా ఇస్తానని ప్రకటించారు. దీనితో సమావేశం లో పాల్గొన్న నాయకులు రమేష్ స్ఫూర్తితో పెద్ద మొత్తం లో అయిదు, పదుల లక్షల్లో విరాళాలు ప్రకటించారు. విరాళ దాతలకు కుల బంధువులు అభినందనలు తెలిపారు.

# స్విచ్ బైక్స్

కోరల్‌క్రికెట్ లీగ్ కేసీర్ స్పోర్ట్స్ రిసార్ట్స్ మహేశ్వరం ఎంవీ,ఎస్‌జీ టీమ్స్ పాల్గొన్నాయి. స్విచ్‌బైక్స్‌ను ఈవేడుకలోప్రదర్శించారు.
-ముషీరాబాద్,మేజర్‌న్యూస్



## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ సూచించారు. శనివారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగా హన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హజ రైన కార్పొరేటర్ మాట్లాడుతూ..ప్రధానమంత్రి నరేంద్రమోదీ రైతులకు 2025 ఆరంభంలోనే కొత్త సంవత్సరం కానుక అందచేశారన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన నిధి సంవత్స రానికి 10 వేలకు పెంచడం హర్షనీయమన్నా రు. కేంద్ర ప్రభుత్వం గతంలో రైతులకు 3 విడుతలుగా రూ 6,000 ఆర్థిక సహాయం అందచేసి భరోసా కల్పించిందన్నారు. రైతుల సాధక బాధలను అర్థం చేసుకున్న మోదీ , ఈ ఏడాది నుంచి రైతులకు మరింత భరోసా కల్పిస్తూ రూ 10,000 లకు పెంచడంతో దేశ వ్యాప్తంగా రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నా రని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీకి రైతుల తరుపున కార్పొరేటర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజయవంతం గా అమలు చేస్తుందన్నారు. అదే విధంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చొరవ , ప్రత్యేక శ్రద్ధతో సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి శామీర్ పేట, మేడ్చల్ వరకు మెట్రో రైలు లైన్ పొడగింపుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల నగర ప్రజలు ప్రధాని నరేంద్రమోడీ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కృషిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారని కార్పొరేటర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం మొట్ట మొదట మౌలాలి డివిజన్ లో నిర్వహించటం జరగడం తనకి చాలా సంతోషంగా ఉందని, ఈ విషయంలో ఆర్థిక వేత్త సాయిప్రసాద్ లాంటి మేధావుల సలహాలు, సూచనలు ఎంతో అవశ్యమన్నారు. ఆయనతో ప్రతి శనివారం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కేంద్ర సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఆమె తెలిపారు. అంతేకాకుండా వాళ్ళకి రుణాలు వచ్చేవరకు తమ వంతు సహయ సహకారాలు ఉంటాయని కార్పొరేట ర్ చెప్పారు. అంతకు ముందు ఆర్థిక వేత్త ,చార్టెడ్ అకౌంటెంట్ సాయి ప్రసాద్ మాట్లాడు తూ..కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పథకాలకు ఎవరెవరు అర్హులు..? వాటికి ఏ విధంగా దర ఖాస్తు చేసుకోవాలి..వాటిని ఎలా పొందవ చ్చు..? అనే అంశాలను ఆయన వివరించా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అని పెద్ది సాయిబాబు, బబిత, అలివేలు, శేఖర్, రమణ, ప్రసాద్, సాయిబాబు, సంధ్య,లత, మోహన్ రావు, పాషా, మసూద్ పాల్గొన్నారు.


# శబరిమలై వెళ్లే అయ్యప్పలకు వస్త్ర సంచుల పంపిణీ

- అయ్యప్ప స్వాముల 40 రోజుల దీక్ష 365 రోజుల ఆరోగ్యానికి బాట కావాలి : జాగృతి చైర్మన్ భావన శ్రీనివాస్
- శబరి మలై అయ్యప్పదేవాలయ కమిటిని మన దేవాలయ కమిటీలు ఆదర్శంగా తీసుకోవాలి : ఎస్ఐ రవినాయక్




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃసాహెబ్నగర్ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి శబరి మలై యాత్రకు వెళ్తున్న అయ్యప్పలకు జాగృతి అభ్యుదయ సంఘం వస్త్ర సంచులను పంపిణీ చేసింది. పంపిణీకి ముఖ్య అతిథిగా హాజరైన వనస్థలిపురం ఎస్.ఐ రవినాయక్ మాట్లాడుతూ కాలుష్యం విపరీతంగా పెరిగిపోవడం కారణంగానే ప్రాణాంతక వ్యాధులు తెచ్చే కొత్త వైరస్‌లు పుట్టుకొస్తున్నాయని, తాజాగా హెచ్ఎమ్‌పివి వైరస్ గురించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలను పాటించాలని, ప్రకృతి పరిరక్షణ తోనే మన ఆరోగ్యం ముడిపడి ఉందని, ఏటా శబరిమలై యాత్రకు వెళ్లే లక్షలాది అయ్యప్ప స్వాములకు అడవి జంతువులకు అసౌర్యం, అనారోగ్యం దరి చేరకూడదనే ఆలోచనలతో కేరళ అయ్యప్ప దేవస్థాన కమిటి పంబ దగ్గర నుండే కొండ మీదకు ఎటువంటి ప్లాస్టిక్ బాటిల్స్, క్యారీ బ్యాగులు వెళ్లకుండా కట్టడి చేస్తుందని వారి ఈ మంచి ప్రయత్నాన్ని స్థానిక దేవాలయ కమిటీలు కూడా ఆదర్శంగా తీసుకొని కలుష్య రహిత సమాజానికి బాటలు వేయాలన అందుకు భక్తుల సహకారం కూడా ఉండాలన్నారు. వినియోగదారులకు రుచితో పాటు ఆరోగ్యాన్ని ఇవ్వాలనే సదాలోచేనతో ఏక వినియోగ ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా జాగృతి అభ్యుదయ సంఘం వారి మొదటి ముద్ద యాజమాన్యం చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని ప్రధ్వీరాజ్ గురుస్వామి తెలిపారు. అయ్యప్ప స్వాముల 40 రోజుల దీక్ష 365 రోజుల ఆరోగ్యానికి బాట కావాలని ఈ సందర్భంగా జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్, పర్యావరణ ప్రేమికులు భావన శ్రీనివాస్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో గురుస్వాములు నాగరాజు, దాస్, సురేష్, ధన్‌పాల్, రాకేష్, కన్నె స్వాములు, అయ్యప్పలు, సాయి, ఉపేందర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## యువత సమాజం పట్ల బాధ్యతగా ఉండాలి ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులను గంగపుత్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు అనీష్ గంగపుత్ర, సంపత్ గంగపుత్రలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను వారు శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ.. యువత సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని తెలిపారు. దేశ భవిష్యత్తు, సమాజ నిర్మాణం యువతదే అన్నారు. మత్తు పదార్థాలు ఇతర వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజంలో చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. గంగపుత్ర యువత సమాజానికి తమ వంతు సేవ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మాజీ స్పీకర్ మధుసూదనాచారిని మర్యాద పూర్వకంగా కలిసిన విశ్వకర్మ నాయకులు

### శాలువాతో సత్కరించి మెమొంటో అందజేసిన జగన్నాదం



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః అఖిల భారత విశ్వ కర్మ మహాసభ తెలం గాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగ న్నాదం ఆధ్వర్యంలో పలు వురు విశ్వకర్మ నాయకులు తెలంగాణ మాజీ స్పీకర్ మధు సూదనచారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం మధుసూదనాచారికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం విశ్వకర్మ మెమోంటోను అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. విశ్వకర్మల అభ్యున్నతి కోసం కార్పోరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని, ఉప్పల్ భగాయత్ పైన విశ్వకర్మలకు న్యాయం జరిగే విధంగాచూడాలని వారు కోరారు. స్పందించిన మధుసూదనాచారి విశ్వకర్మల న్యాయమైన కోర్కెల సాధన కోసం ఎల్లపుడు తన సహకారం ఉంటుందని, విశ్వకర్మ పోరాటాన్ని ఉదృతం చేసి హక్కులను సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, మహళా అధ్యక్షురాలు పట్నాల సావిత్రి, మహిళా ఉపాధ్యక్షురాలు అశ్విని, మహిళా కార్యదర్శి జయశ్రీ, ప్రచార కార్యదర్శి కొల్లోజు సురేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# మెల్కోటి పార్కుకు మహర్దశ ...



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విటల్వాడీలోని మెల్కోటి పార్క్ లో చేపట్టాల్సిన డెవలప్మెంట్ కార్యక్రమాలపై కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ అధికారులతో కలిసి పరిశీలించారు. పార్క్ రెగ్యులర్ మెయింటెన్సీ, గ్రీనరీ వర్క్, ఇతర సదుపాయాల కొరకు దాదాపు రూ. 48 లక్షల నిధులు అవసరమవుతాయని తెల్చారు. వీటి కొరకు జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ నుంచి నిధులు సమకూర్చాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. కార్యక్రమంలో హెచ్ఎండిఏ ఆఫీసర్ దీప్తి, నాగేందర్ బాబు, కాంగ్రెస్ నాయకులు రామన్ గౌడ్, ఉమామహేశ్వర్, మహేష్ కుమార్ ,శేఖర్, సుజాత, అనూష పాల్గొన్నారు.

## రైతు భరోసా పై ఊసే తీయని రేవంత్ రెడ్డి : మాతంగి



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : రైతు భరోసా పై నేటికీ మాట్లాడ కుండా, బ్యాంకు కాతాల్లో కి నేరుగా నగదు బదిలీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మాట తప్పారని దళిత బహుజన పార్టీ, కరీంనగర్ జిల్లా పార్లమెంట్ ఇంచార్జి. మాతంగి హనుమయ్య ఎండగట్టారు. ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో..ఇచ్చిన హామీలను సి ఎం. అమలు చేయడం లో అలసత్వాన్ని అవలంబిస్తున్నారని, రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. గృహ లక్ష్మి పథకం తూ తూ మంత్రాంగ అమలు చేస్తున్న ప్రభుత్వం మహిళలనూ. మోసం చేస్తోందని ఆరోపించారు. వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేసి తీరుతామని అధికారం లోకి వొచ్చిన ప్రభుత్వం తాజాగా. గృహలక్ష్మి ఇండ్ల మంజూరు అయ్యాయనే పేరు ద్వారా అధికారుల చేత ఇందల్లకు విచారణ సాకు చూపుతూ రాబోవు సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లబ్ది పొందడానికి ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడం. మభ్యపెట్టాలని చూడదాన్ని ప్రజలు క్షమించర ని మాతంగి హెచ్చరించారు.

## సావిత్రి భాయ్ పూలే నేటి ఉపాధ్యాయులకు ఆదర్శం : ఆచార్య. యుద్ధవీర్ కట్టా



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయులు, మాతా సావిత్రి భాయ్ పూలే, జయతుచావాల సందర్భంగా. ఆచార్య. యుద్ధవీర్ కట్టా ను పలువురు విద్యార్థులు, మహిళలు, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ద్వారానే సమాజం లో వ్యక్తికీ గౌరవం, గుర్తింపు లభిస్తుందన్నారు.

## ఏ.ఐ.కే ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్, రోతం భూపతిని సన్మానించిన. యుద్ధవీర్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : అఖిల భరత కొయిలి సమాజ్. వర్కింగ్ ప్రెసిడెంట్, రోతం భూపతి నగరానికి వొచ్చిన సందర్భంగా ప్రొఫెసర్. యుద్ధవీర్ కట్టా మర్యాద పూర్వకంగా కలిసి. ఆయనను ఘనంగా సన్మానించారు.

## పాఠశాలల్లో–గురుకులాల్లో ట్రాఫిక్ ఆవేర్‌నెస్ పార్కుల ఏర్పాటుకు స్థలాలను గుర్తించండి

–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పాఠశాలల్లో,గురుకులాల్లో ట్రాఫిక్ ఆవేర్‌నెస్ పార్కుల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి డి.ఈ.ఓ.ను ఆదేశించారు. శనివారం రవాణా,డి. ఈ.ఓ., జిహెచ్ఎంసి, ఏస్సీ,ఎస్టీ,బి.సి.,మైనార్టీ శాఖల అధికారులతో రోడ్డు భద్రత మాసోత్సవాలపై సమీక్షించి తగిన ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విద్యార్థులకు తగిన అవగాహన కల్పిచేందుకు ఏర్పాటు చేయనున్న ట్రాఫిక్ ఆవేర్‌నెస్ పార్కుల ఏర్పాటుకు స్థలాలలను గుర్తించాలని జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణిని, జిల్లాలో 55 బ్లాక్ స్పాట్‌లను గుర్తించి 37 పూర్తి చేయడం జరిగిందని, మిగత వాటిని నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని బల్దియా ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్‌ను ఆదేశించారు. రోడ్డు భద్రతలపై భారీ ర్యాలీని నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా జిల్లాలోని పాఠశాలలు,కళాశాలలవద్ద సైన్ బోర్డులు,డంబుల స్టిక్సను ఏర్పాటు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర రవాణా,బి.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రోడ్డు భద్రత మాసోత్వాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు,జిల్లా ఏస్సీలతో వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించేదని,దీన్ని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని నేడు రోడ్డు భద్రత మాసోత్సవాలను చేపడుతుందన్నారు.రోడ్డు భద్రత ప్రమాణాలపై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని, పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్రాఉ. సంక్రాంతి సెలవుల తర్వాత హెడ్ క్వార్టర్స్‌లో భారీ ర్యాలీ చేపట్టాలని, ఆర్.అండ్ బి.,పంచాయతీరాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రవాణా,పోలీస్,విద్యా,రోడ్డు భవనాలు,పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ ఈ సమావేశంలో ఆర్. అండ్ బి. రవాణా శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్,జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ రమేష్,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,ఏస్సీ,ఎస్టీ,బి.సి.,మైనార్టీ సంక్షేమ అధికారులు ఆర్. కోటాజీ,ఇలియాజ్,ఆశన్న,ఇలియాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి,ట్రాన్స్‌పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాత నిర్మాణంపై అనుమతులు లేని నిర్మాణం



సీతాఫలమండి మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ వారాసిగూడా మేడిబావి పరిధిలో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తూ అధికారులను సైతం బెదిరిస్తున్నారు. మేడిబావి లోన ఒక పాత నిర్మాణంపై అనుమతులు లేని నిర్మాణం కొనసాగిస్తూ పైనుండి గల్లీ చోటామోటా లీడర్లను అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా నిర్మాణం కొనసాగిస్తున్నారని స్థానికులు అధికారులకు శనివారం ఫిర్యాదు చేసారు. ఈ నిర్మాణం పై తగుచర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు మళ్లీ గురువారం ఫిర్యాదు చెయ్యనున్నారు.

## నేడు బహదూర్‌పురాలోని జూ పార్క్–ఆరాంఘర్‌వరకుగల నూతన ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవ వేడుకలు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పాత నగరం అభివృద్ధి పనుల్లో భాగంగా బహదూర్‌పురాలోని జూ పార్కు ప్రధాన రోడ్డునుంచి ఆరాంఘర్ చౌరస్తావరకు సుమారు రూ.799.74 కోట్ల వ్యయంతో ఎస్.ఆర్.డి.పి.ద్వారా నూతనంగా నిర్మించిన ఆరు లైన్ల వేర్వేరు ఫ్లై ఓవర్ బ్రిడ్జిని సోమవారం మధ్యాహ్నం 3.00 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించేందుకు సంబంధిత అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ ప్రారంబోత్సవ వేడుకలకు రాష్ట్ర రవాణా ,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి,జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్,హైదరాబాద్ ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ, బహదూర్‌పురా ఏమ్మెల్యే మహ్మద్ ముబీన్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొంటున్నారు. ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవంతో ఇకనుంచి జూ పార్క్‌నుంచి ఆరాంఘర్ చౌరస్తావరకు ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులకు గురికాకుండ,శరవేగంగా వాహనాలమీద రాకపోకలు కొనసాగించేందుకు ఎంతో వీలుకలగుతుంది.


## చైనా మాంజా విక్రయించినా, వినియోగించినా చర్యలు తప్పవు




హయత్ నగర్, మేజర్ న్యూస్: చైనా మాంజా వినియోగాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నాగరాజు గౌడ్ హెచ్చరించారు. హయత్ నగర్ పరిధిలో చైనా మాంజా విక్రయాల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మాంజా కారణంగా పక్షులు, బైక్‌లపై వెళ్లేవారు ప్రమాదాల బారిన, ప్రాణాలు సైతం పోయే అవకాశం కూడా ఉందన్నారు. చైనా మాంజాను గాజు పిండి, ప్రమాదకరమైన రసాయనాలతో తయారు చేస్తారని, ఇది అత్యంత ప్రమాదకరమైనది కాబట్టే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చైనా మాంజాను నిషేధించిందని తెలిపారు. ఎవరైనా చైనా మాంజా అమ్మితే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి జైలుకి పంపించి, జరిమానా కూడా విధిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా గౌసుద్దీన్ జన్మదిన వేడుకలు







అల్లాపూర్, మేజర్‌న్యూస్ : మేడ్చల్, మల్కాజ్‌గిరిజిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్ పుట్టిన రోజు వేడుకలు మూసాపేట్‌లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గౌసుద్దీన్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, కో–ఆర్డినేటర్ వీరారెడ్డి, జ్ఞానేశ్వర్, రాము యాదవ్, పర్వత్‌నగర్ అధ్యక్షుడు జాహిద్ షరీఫ్ బాబా, వివి నగర్ అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు, మహిళా కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పనకు కృషి : ఎమ్మెల్యే వివేకానంద



దుండిగల్ మేజర్ న్యూస్ : పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన వంతు సాయి శక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి రెండవ వార్డులోని సాయి సంకల్ప్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కౌన్సిలర్ గోపాల్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిశారు. ఈ సందర్భంగా సాయి సంకల్ప్ కాలనీలోని రోడ్డు నెంబర్ 6,7,8 వీధులల్లో నిలిచిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో పాటు రోడ్ నెంబర్ 4 లో రోడ్డు మంజూరు అయినా ఇంకా పనిలో చేపట్టడం లేదని, అదేవిధంగా వీధి దీపాలు లేకపోవడంతో దొంగల బెడద తీవ్రంగా ఉందని గతంలో కాలనీలో కొన్ని కుటుంబాలు మాత్రమే ఉండేవని, నేడు 140 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెద్ద వాటర్ ట్యాంకును నిర్మించి నీటి సమస్యను తగ్గించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లు, మున్సిపాలిటీలలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధారా మహేష్, రాజు గౌడ్, చిరంజీవి, నాగులూరు ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



కొండాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పా రామంలో వారాంతపు సాంస్కృతిక కార్య క్రమాలలో భాగంగా కూచిపూడి మరియు భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. అమెరికా న్యూయార్క్ నుండి వచ్చిన కూచిపూడి కళాకారిణి కుమారి మేఘన శివాష్టకం ప్రదర్శించి అలరించింది. టొరంటో కెనడాలో నాట్యకళామంజరి భరతనాట్య అకాడమీ అఫ్ ఫైన్ ఆర్ట్స్ సంస్థను స్థాపించిన సంజీ పిరంతాపం శిష్య బృందం “వసంత ఉత్సవ్” కళాకారులూ రిందా , అక్ష, ఇరా, అదితి లు భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, నటేశ కౌతం, కీర్తనం, పాహిమాం రాజరాజేశ్వరీ, జతిస్వరం, కీర్తనం, అన్నమాచార్య కృతి, కృష్ణ లీల అంశాలను ప్రదర్శించి మెప్పించారు.